RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 241 శనివారం జూన్ 28 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# గడ్డిపల్లిలో




# వార్డెన్ లేని హాస్టల్

**-హాస్టల్ లో చక్రం తిప్పేది మొత్తం ఒక్క వాచ్‌మన్‌పైనే -ప్రైవేటు వ్యక్తులతో రోజువారి కూలీ ఇస్తూ వెట్టి చాకిరి -విధులకు హాజరుకాని హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి -మరుగుదొడ్లను స్టోర్ రూములుగా మార్చిన వార్డెన్ -ప్రైవేటు వారితో పని చేస్తున్న కామాటి -వసతి కష్టాలు కనబడవా....? -ఈ వసతి గృహంలో నిత్యం నర కం.. -గడ్డిపల్లి లో ప్రభుత్వ హాస్టల్ పరిస్థితి -హాస్టల్లో ఉండాల్సిన వార్డెన్ లేకపోవడం, ఏసీబీ అధికారులు గుర్తించాలి.-ప్రైవేటు సైన్యంతో నడుపుతున్న వార్డెన్ -వసతి లేకపోవడం వల్లే విద్యార్థులు చదువుపై సరిగా దృష్టి పెట్టలేకపోతున్నారు -సరైన వసతి పారిశుద్ధ్యం లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. -విద్యార్థుల సంఖ్య అనుగుణంగా గదులు లేక ఇరుకుగా**

**-సంక్షేమ హాస్టల్ లో వసతులు నిల్**
**-మరుగుదొడ్లకు తలుపులు సరిగా లేవు బాత్రూంలో టైల్స్ పగిలిపోయి అద్వానంగా**
**-అరకొర వసతులతో అధ్వానంగా మారిన హాస్టల్ లో కష్టాలు**
**-ప్రతినిత్యం నరకం చూస్తున్న విద్యార్థులు**
**-విద్యార్థులకు కనీస సౌకర్యం కల్పించడంలో విఫలం**
**-హాస్టల్ విద్యార్థుల అవస్థలు మమ్మల్ని పట్టించుకోండి ఈ వసతి గృహంలో నిత్యం నరకం**
**-గడ్డిపల్లి హాస్టల్లో ఉన్న వార్డెన్ అత్యుత్సాహం**

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి,జూన్27:హుజూర్ నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, గడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్లో పరిస్థితి.ప్రభుత్వం "అందరూ చదవాలి, అందరూ ఎదగాలి" అనే నినాదంతో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తోందని చెప్పుకుంటున్న వేళ... షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్ల దుస్థితి మాత్రం ఆ మాటలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. మండలంలోని గడ్డిపల్లి లో గల బాలుర వసతి గృహం పరిస్థితి చూస్తే ఎవరికైనా వేదన కలగకమానదు.అక్కడి విద్యార్థులకు కనీస వసతులు లేవు. టాయిలెట్లు ఉన్నా వాటిలో పాత సామాన్లు నింపి గదుల్లా మార్చేశారు. రూములు శుభ్రంగా లేక పిల్లలు వరండాల్లో పడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు...అత్యంత విచారకరం ఏమంటే... హాస్టల్‌కు కేటాయించిన వార్డెన్ వారానికి ఒక్కసారి మాత్రమే వచ్చి పోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. వార్డెన్ అసలు గడ్డిపల్లి లో ఉండకపోవడం గమనార్హం. హాస్టల్ బాధ్యత మొత్తం ఒక్క వాచ్‌మన్‌పైనే ఉంది. పిల్లలు వదిలేయబడ్డట్టే జీవించాల్సిన పరిస్థితి. ఇది ప్రభుత్వ అనాసక్తతకు?విజ్ఞానానికి నిదర్శనం కాదు అంటే మరేదిది? హాస్టల్లో కామాటిగా ప్రభుత్వ ఉద్యోగ చేస్తున్న నాగమణి విధులకు హాజరు కాకుండా గత కొంతకాలంగా ప్రైవేటు వ్యక్తులతో రోజువారి కూలీ ఇస్తూ వెట్టి చాకిరి చేస్తున్న ఆమెపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులు కేటాయిస్తున్నామని చెబుతోంది. అయితే ఆ నిధులు ఎక్కడ వాడుతున్నారన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. పేపర్ల మీద వసతుల వివరాలు వ్రాసి పంపడమే తప్ప, నిజ జీవితంలో మాత్రం పిల్లలకు అందరి ద్రాక్షలా మిగిలయి. వెంటనే హాస్టల్‌ను సందర్శించి, పరిస్థితులను సమీక్షించి బాధ్యతల నుండి తప్పిస్తున్న వార్డెన్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మండల ప్రజలు కోరుతున్నారు

RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 476 శనివారం 28 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## చైనా ఇచ్చిన సమాచారం తోనే భారత్ పై దాడులు



పాకిస్తాన్ : పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగింది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గుముఖం పట్టాయి. అయితే పాకిస్థాన్ డిఫెన్స్ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ కు సంబంధించిన పూర్తి మిలిటరీ సమాచారాన్ని చైనా, పాకిస్థాన్ కు చేరవేసిందని ఆయన కుండ బద్దలు కొట్టారు.చైనా, భారత్ మధ్య ఏటా కొన్ని మిలిటరీ, వైమానిక, నేవీ

మిగతా 2లో

## ప్రపంచ పోలీసు క్రీడా పోటీలకు భారత్ ఆతిథ్యం



దిల్లీ: ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపి కైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక అయింది. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అమిత్ షా శుక్రవారం ఓ ప్రకటన

మిగతా 2లో



## కాళ్లు పట్టుకున్నా... కనికరం లేదు

**న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం**

**వద్దని బతిమాలినా దారుణం**

**హాకీ స్టిక్‌తో చితక్కొట్టి మరీ!**

**ఫిర్యాదులో భయానక పరిస్థితులు వివరించిన బాధితురాలు**

2

*బంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్జీ కర్ వైద్య కళాశాలలో విద్యార్థినిపై హత్యాచార ఘటన పూర్తిగా మరువక ముందే, తాజాగా న్యాయ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసి, అందులో తనకు ఎదురైన భయానక పరిస్థితులను వివరించారు.కాళ్ల పట్టుకుని బతిమిలాడినా వదల్లేదని బాధితురాలు పోలీసులకు తెలిపారు. ఎంతవద్దన్నా కనికరంగా లేకుండా దారుణంగా ప్రవర్తించినట్లు చెప్పారు. ఫోన్‌లో రికార్డు కూడా చేశారని వాపోయారు.*

## ఏపీ చేతిలోనే సాగర్ డ్యామ్..



*డిసెంబర్ 30 వరకు సీఆర్పీఎఫ్ పహారాలోనే*

*కేఆర్ఎంబీ చైర్మన్ అతుల్ జైన్ వెల్లడి*

*బోర్డు ఉద్యోగులకు ఇన్సెంటివ్స్ రద్దు*

2




## రాజకీయ యుద్ధం

ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధం

పీక్స్‌కు చేరిన చేయి, కారు పార్టీల రగడ

కాంగ్రెస్‌ను ఇరుకునపెడుతున్న బీఆర్ఎస్


పక్కావ్యూహంతో ముందుకుసాగుతున్న అధికార పక్షం

రెండు పార్టీలు రాజకీయంగా ఎత్తుకుపైఎత్తులు

> కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు.మరోవైపు గోదావరి?బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 30న బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్న ఉత్తమ్.. గతంలో బీఆర్ఎస్ ఈ ప్రాజెక్ట్‌కు ఎలా సహకరించిందో వివరిస్తామన్నారు. గతంలో ప్రగతిభవన్ వేదికగా ప్రాజెక్టు డిజైన్ అయిందన్నారు.

మహబూబ్ నగర్, జూన్ 27, తెలంగాణలో బనకచర్లపై పొలిటికల్ ఫైట్ ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ రగడ పీక్స్‌కు చేరుకుంది. రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాము ఈ అంశాన్ని లేవనెత్తే వరకు అసలు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదని కారు పార్టీ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తోంది.ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మరింతగా తప్పుబడుతోంది. చర్చల అంశాన్ని చూపించి కాంగ్రెస్‌ని ఇరుకునపెట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ఏపీతో చర్చలు జరపడం సరికాదని.. ముందు అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేస్తోంది.అయితే ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. గోదావరి ? బనకచర్ల ప్రాజెక్టు మీద అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గోదావరిలోకి

మిగతా 2లో



2

## భూగర్భ జలాలు అత్యంత కలుషితం

**సున్నం చెరువు పరిసరాల్లో భూగర్భ జలాలు అత్యంత కలుషితం**

**ఆ నీటిని ప్రజలు, హాస్టళ్ల విద్యార్థులు ఎవరూ వాడొద్దు**

**హైడ్రా కీలక సూచనలు జారీ**

## నేటి నుంచే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**ఈ ఏడాది విద్యకు పాత ఫీజులే**

2

**వెబ్ ఆప్షన్ల ఎంపికలకు పది రోజులే గడువు**

**ఫీజుల అంశంపై కమిటీ నియామకం!**




## సంక్షోభంలో వ్యవసాయం

**ప్రభుత్వ తీరుతో సాగు సంక్షోభం**

**ఇప్పటికైనా మేల్కొనకపోతే రాష్ట్రానికి తీవ్ర నష్టం**

2

**సర్కారు నిర్లక్ష్యంతోప్రాజెక్టులు ప్రశ్నార్థకం**



## విజయమ్మ ఫోన్ ట్యాపింగ్

ఏపీని తాకిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

దాదాపుగా దృవీకరించిన అధికారిక వర్గాలు

పక్కరాష్ట్ర నేతల స్టేట్‌మెంట్లు రికార్డు చేసే యోచన

వైఎస్ జగన్ మెడకు మరో ఉచ్చు !



హైదరాబాద్, జూన్ 27, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 1000 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. అందులో జగన్ తల్లి విజయమ్మ ఫోన్ కూడా ట్యాప్ అయినట్టు తెలుస్తోంది. అదే నిజమైతే జగన్ మెడకు మరో ఉచ్చు చిక్కుకోవడం ఖాయమని అంటున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. తొలుత తెలంగాణకే పరిమితమైన ఈ ట్యాపింగ్ ఇష్యూ.. ఇప్పుడు ఏపీనీ తాకింది. రాజకీయ నేతలతోపాటు వ్యాపారవేత్తలు, జడ్జిలు, సినీ ప్రముఖులు, మీడియా (యజమానులు, జర్నలిస్టుల) ఫోన్లు ట్యాపింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మాజీ సీఎం జగన్ తల్లి విజయమ్మ పేరు బలంగా వినిపించింది. ఆమె ఫోన్ ట్యాప్ అయినట్టు అధికారులు గుర్తించారు. వైఎస్ షర్మిల ఫోన్‌తోపాటు విజయమ్మ ఫోన్ ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధికారవర్గాలు దాదాపుగా ధృవీకరించినట్టు తెలుస్తోంది. తెలంగాణలో అధికారం పోయిన

మిగతా 2లో

## రూ.350 కోట్ల భూ కేటాయింపులు రద్దు


**ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు**

**ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్‌కు భూకేటాయింపులు రద్దు చేసిన హైకోర్టు**

2

**జనవరిలో ముగిసిన వాదనలకు తీర్పు**

ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌కు చేసిన భూకేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లో మూడున్నర ఎకరాలకు పైగా భూమికి కేటాయిస్తూ జారీ చేసిన జీవోను న్యాయస్థానం కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి.



## చైనా ఇచ్చిన సమాచారంతోనే భారత్ పై దాడులు

విన్యాసాలు జరుగుతుంటాయి. ఇతర దేశాలు నిర్వహించే వైమానిక విన్యాసాల్లోనూ అనేకసార్లు చైనా, భారత్ కలిసి పాల్గొన్నాయి. ఈ క్రమంలో ఒక దేశం ఆయధ సంపత్తి మరొక దేశానికి తెలిసే అవకాశం ఉంది. అయితే భారత్ తో చైనా నిర్వహించిన పలు విన్యాసాల్లో భారత్ ఆయుధ సంపత్తికి సంబంధించిన ఇంటెలిజెన్స్ సమాచారాన్ని చైనా సేకరించి ఆ డేటాను పాకిస్థాన్ కు చేరవేసిందని పాకిస్థాన్ డిఫెన్స్ మంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా ఇచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారంతో తాము ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేసుకున్నామని పాకిస్థాన్ డిఫెన్స్ మంత్రి ఖవాజా పేర్కొన్నారు. పాక్ లోని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. యుద్ధం సమయంలో చైనా ఇచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం తోనే భారత్ పై దాడులు చేశామని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ లో భారత్ వినియోగిస్తున్న ఆయుధాల వివరాలను చైనా తమకు అందించిందన్నారు. చైనాతో పాకిస్థాన్ కు వ్యూహాత్మక ఒప్పందాలు ఉన్నాయని వాటిలో భాగంగానే తమ దేశానికి చైనా సపోర్ట్ చేసిందని పాకిస్థాన్ డిఫెన్స్ మంత్రి ఖవాజా కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా సాయం తోనే భారత్ పై అలుపెరగకుండా దాడులు చేశామని ఖవాజా పేర్కొన్నారు. చైనా, పాకిస్థాన్ మధ్య వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా శాటిలైట్ చిత్రాలు, ఇంటెలిజెన్స్ సమాచారంతో పాటు ఇరు దేశాల మధ్య దౌత్య పరమైన సమాచారం ఇచ్చిపుచ్చుకుంటామని ఖవాజా స్పష్టం చేశారు. పాకిస్థాన్ లాగానే చైనా కు కూడా భారత్ తో సరిహద్దు వివాదాలు, భద్రతా పరమైన సమస్యలు ఉన్నాయని ఖవాజా తెలిపారు. ఈ కారణం తోనే ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక ఒప్పందం జరిగిందని అన్నారు.

## ప్రపంచ పోలీసు క్రీడా పోటీలకు భారత్ ఆతిథ్యం

విడుదల చేశారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్ ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. 1985 నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 20 సార్లు ప్రపంచ క్రీడలు జరిగాయి. ఎనిమిది సార్లు అమెరికా, ఐదుసార్లు కెనడా, నాలుగుసార్లు యూరప్, రెండు సార్లు బ్రిటన్, ఒకసారి చైనా నిర్వహించింది. 2007 లో అడిలైట్‌లో జరిగిన క్రీడల్లో తొలిసారి ఇండియన్ పోలీస్ కంటింజెంట్ పాల్గొంది. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1,400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు

## కాళ్లను పట్టుకున్నా కనికరం లేదు

బంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్జీ కర్ వైద్య కళాశాలలో విద్యార్థినిపై హత్యాచార ఘటన పూర్తిగా మరువక ముందే, తాజాగా న్యాయ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసి, అందులో తనకు ఎదురైన భయానక పరిస్థితులను వివరించారు.కాళ్ల పట్టుకుని బతిమిలాడినా వదల్లేదని బాధితురాలు పోలీసులకు తెలిపారు. ఎంతవద్దన్నా కనికరంగా లేకుండా దారుణంగా ప్రవర్తించినట్లు చెప్పారు. ఫోన్‌లో రికార్డు కూడా చేశారని వాపోయారు. ప్రధాన నిందితుడైన మోనోజిత్ మిశ్రా (31)ను ఎంతగా ప్రాధేయపడినా వదిలిపెట్టలేదని వెల్లడించారు. మరో ఇద్దరు విద్యార్థులు జుబీర్ అహ్మద్ (19), ప్రామిత్ ముఖర్జీ (20)లతో కలిసి తనపై హాకీ స్టిక్‌తో దాడి చేశారని చెప్పారు.సెక్యూరిటీ గార్డు రూమ్‌లోకి బలవంతంగా లాక్కెళ్లి అత్యాచారానికి ఒడిగట్టారని చెప్పారు. చాలా భయపడ్డానని, ఏడుస్తూ వదిలిపెట్టాలని వేడుకున్నానని తెలిపారు. ఆస్పత్రికి తీసుకెళ్లాలని కోరినా కనీసం సహాయం చేయలేదని వెల్లడించారు. ప్రధాన నిందితుడు అత్యాచారం చేస్తుంటే మిగతా ఇద్దరూ ఫోన్‌లో రికార్డ్ చేశారని, ఆ తర్వాత బెదిరించారని తెలిపారు. తనకు న్యాయం చేయమని కోరారు.

అయితే మోనోజిత్ ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్ విద్యార్థి విభాగమైన తృణమూల్ కాంగ్రెస్ ఛత్ర పరిషత్ దక్షిణ కోల్‌కతా జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాడు. కొంతకాలం క్రితం తనను పెళ్లి చేసుకోవాలని అతడు బాధితురాలను ప్రతిపాదించాడు. కానీ ఆమె అందుకు నిరాకరించి, బాయ్ ఫ్రెండ్ ఉన్నాడని చెప్పారు. దీంతో దారుణానికి పాల్పడినట్లు సమాచారం.బాధితురాలి ఫిర్యాదు మేరకు కస్బా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పోలీసులు చెప్పారు. సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించి ఫోరెన్సిక్ పరీక్ష కోసం ఘటనా స్థలాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. గురువారం ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. శుక్రవారం ఉదయాన్నే మరో నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. ఫోన్స్‌సీజ్ చేసినట్లు వెల్లడించారు.మరోవైపు, ఘటనపై జాతీయ మహిళా కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ దుర్మార్గపు ఘటనను సుమోటోగా తీసుకుంది. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, మూడు రోజుల్లో నివేదిక అందించాలని కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. బాధితురాలికి వైద్య, మానసికపరమైన, న్యాయపరమైన సహకారం అందించాలని సూచించింది.

## రాజకీయ యుద్ధం

3 వేల టీఎంసీలు వెళ్తున్నాయని చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు.మరోవైపు గోదావరి?బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 30న బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్న ఉత్తమ్.. గతంలో బీఆర్ఎస్ ఈ ప్రాజెక్ట్‌కు ఎలా సహకరించిందో వివరిస్తామన్నారు. గతంలో ప్రగతిభవన్ వేదికగా ప్రాజెక్టు డిజైన్ అయిందన్నారు.ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ రెండూ బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో రాజకీయంగా ఎత్తుకుపైఎత్తు వేస్తుండటంతో.. రాబోయే రోజుల్లో ఇది అంశంపై మరింత రగడ ఖాయమనే చర్చ జరుగుతోంది.జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటటున్నారు. గొడవలు పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనంటున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు.బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6,7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు.ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్. ఇప్పటి వరకు రూ.98వేల 902 కోట్ల బిల్లులు చెల్లించామని.. ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

## విజయమ్మ ఫోన్ ట్యాపింగ్

తర్వాత ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ధ్వంసం చేశారట అప్పటి అధికారులు. కేవలం దర్యాప్తు అధికారుల వద్ద కేవలం 2023 ఏడాది నవంబర్ నెలకు సంబంధించిన ఆధారాలు మాత్రమే ఉన్నాయి. ఆ జాబితాలో దాదాపు 650 మంది ప్రముఖులు ఉన్నారు. హైకోర్టుకి చెందిన నలుగురు జడ్జీలతోపాటు రాజకీయ నేతలు ఉన్నారు. అధికారుల వద్దనున్న సమాచారం ఆధారంగా వారిని పిలిచి స్టేట్‌మెంట్ తీసుకుంటున్నారు. ఈ లెక్కన వారిని సాక్షులుగా మాత్రమే విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు సిట్ టీమ్‌కు సహకరించలేదని తెలుస్తోంది. వీరికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నట్లు ఎస్ఐబీ టీమ్ .. ఓ నివేదికను రివ్యూ కమిటీకి పంపిందట. ఆ కమిటీ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు అధికారుల విచారణలో తేలింది. అందులో భాగంగానే సాక్షుల స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు. ట్యాపింగ్ సమయంలో ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. అందులో భాగంగానే టీడీపీ కీలక నేతలు, షర్మిల, విజయమ్మ ఫోన్లు సైతం ట్యాప్ అయినట్టు తెలుస్తోంది. షర్మిల, విజయమ్మ ఎవరితో మాట్లాడుతున్నారు? అనే విషయాలను వైసీపీ కీలక నేత ద్వారా ఏపీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం వెళ్లినట్టు సిట్ గుర్తించింది. ఈ క్రమంలో ఏపీకి చెందిన నేతల స్టేట్‌మెంట్లను రికార్డు చేయాలని భావిస్తోందట సిట్. మొత్తానికి తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌లో జగన్ కూడా ఇరుక్కుపోయినట్టు కనిపిస్తున్నారు. రేపటి రోజున ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

## ఏపీ చేతిలోనే సాగర్ డ్యామ్..

హైదరాబాద్, జూన్ 27 : నాగార్జునసాగర్ డ్యామ్ కుడి కాలువ హెడ్‌రెగ్యులేటరీ, కుడివైపు గేట్ల నిర్వహణ బాధ్యతను తెలంగాణకు అప్పగించేందుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ససేమిరా అంటున్నది. తమ ఆధీనంలోనే కొనసాగుతాయని తేల్చిచెప్పింది. అంతేకాకుండా, ప్రస్తుతం ఉన్న సీఆర్పీఎఫ్ బలగాల పహారాను డిసెంబర్ 30 వరకు పొడగించాలని నిర్ణయించారు. బోర్డు ఉద్యోగులకు చెల్లిస్తున్న ఇన్సెంటివ్స్‌పై చర్చించేందుకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమైంది. హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన సమావేశంలో బోర్డు చైర్మన్ అతుల్‌జైన్, తెలంగాణ ఈఎన్సీ అమ్జద్‌హుస్సేన్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగర్ డ్యామ్ అంశంపై కూడా చర్చించారు. వాస్తవంగా రాష్ట్ర ఏర్పాటు నుంచీ నాగార్జునసాగర్ డ్యామ్ తెలంగాణ నియంత్రణలో, శ్రీశైలం డ్యామ్ ఏపీ నియంత్రణలో ఉన్నాయి. ఆ ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతులు, నీటి విడుదల పనులను ఆయా రాష్ట్రాలే పర్యవేక్షిస్తున్నాయి. వివాదం అనంతరం సాగర్ కుడివైపు హెడ్‌రెగ్యులేటరీ, గేట్ల నిర్వహణను ఏపీ రాష్ట్రమే కొనసాగిస్తున్నది. తాజా బోర్డు సమావేశంలో సీఆర్పీఎఫ్ బలగాలను తొలగించి, డ్యామ్‌ను స్వాధీనం చేయాలని తెలంగాణ కోరగా, అందుకు ఏపీ ఒప్పుకోలేదు. అంతేకాకుండా, డిసెంబర్ 30 వరకు డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ బలగాలను కొనసాగిస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించింది. ఏపీ ప్రతిపాదనలకు బోర్డు చైర్మన్ అతుల్‌జైన్ కూడా అంగీకరించారు.

## ప్రభుత్వ తీరుతో సంక్షోభంలో సాగు

**హైదరాబాద్, జూన్ 27 :** కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతో తెలంగాణలోని ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. 'ఖమ్మం పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోవడం, పాలమూరులోని వట్టెం పంప్‌హౌస్ మునిగిపోవడం, నల్లగొండలో సుంకిశాల, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలడం, గద్వాలలోని జూరాల ప్రాజెక్టు రోప్ తెగిపోవడం, సంగారెడ్డి జిల్లాలోని మంజీరా డ్యాం అప్రాన్ కొట్టుకుపోయి పిల్లర్లకు పగుళ్లు రావడం వంటివి రేవంత్ ప్రభుత్వ చేతగానితనానికి నిలువుటద్దాలు' అని దుయ్యబట్టారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో సుభిక్షంగా ఉన్న సాగునీటి రంగం ఏడాదిన్నర రేవంత్ పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిందని శుక్రవారం ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు. కొత్త ప్రాజెక్టులు కట్టకపోయినా ఉన్న రిజర్వాయర్లను గాలికొదిలేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక కొత్త ప్రాజెక్టు అయినా కట్టారా? ఒక ఎకరానికైనా కొత్తగా నీళ్లిచ్చారా? ఒక్క చెక్ డ్యాంనైనా నిర్మించారా? కనీసం కాలువనైనా తవ్వారా? అని ప్రశ్నించారు. 'రేవంత్‌రెడ్డీ.. ఇప్పటికైనా కండ్లు తెరిచి మేడిగడ్డపై దుష్ప్రచారాన్ని నిలిపివేసి ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టిపెట్టు. నీ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణను బలిపెట్టకు. బనకచర్ల ద్వారా గోదావరిని చెరబట్టాలని చూస్తున్న ఏపీ కుట్రలను అడ్డుకో' అని హితవు పలికారు.నాడు నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి సాగు రంగాన్ని బాగుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కానీ నేడు ప్రాజెక్టులను పడావుపెట్టి బాబు ఎదుట మోకరిల్లి ఆంధ్రకు నీళ్లొదులుతున్న ఘనత రేవంత్‌రెడ్డి సొంతమని ఎద్దేవా చేశారు. 'మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే ఆగమేఘాలపై ఎన్డీఎస్ఏను పంపించిన కేంద్రంలోని బీజేపీ, ఉరుకుల పరుగులపై లేఖలు రాసిన ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఇప్పుడు అనేక ప్రాజెక్టులు ప్రమాదంలో పడిపోయినా, టన్నెళ్లు కూలినా ఎందుకు కనిపించడంలేదు' అని నిలదీశారు.

## ఇవాళ్టి నుంచే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

ఇంజినీరింగ్ కోర్సుల ఫీజుల హేతుబద్దీకరణకు ప్రభుత్వం ఓ కమిటీని వేయాలని నిర్ణయించింది. కళాశాలల్లో విద్యా నాణ్యత ప్రమాణాలు, సుప్రీంకోర్టుల తీర్పులను పరిగణలోకి తీసుకుని ఈ కమిటీ ఫీజులపై నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రకటించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల అంశంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన ప్రమాణాలు, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు, ఇతర వసతుల వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది.ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రకటించారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రణాళికబద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని యోచిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల పెంపునకు వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని నిర్ణయించింది.

## రూ.350 కోట్ల భూ కేటాయింపులు రద్దు

హైదరాబాద్: ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌కు చేసిన భూకేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లో మూడున్నర ఎకరాలకు పైగా భూమికి కేటాయిస్తూ జారీ చేసిన జీవోను న్యాయస్థానం కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్ రావు, వెంకట రామ్?రెడ్డి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.ఈ పిటిషన్లపై జనవరిలోనే వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్?లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. ఇంటర్నేషనల్‌ఆర్బిట్రేషన్, మీడియేషన్‌సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు.ఇలాంటి వివాదాలు కేవలం న్యాయస్థానాల్లోనే కాకుండా బయట కూడా చేసుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నాయని ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు, ఇవాళ తీర్పును వెలువరించింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు ప్రస్తుత భవనానికి నిర్వహణ కోసం జారీ చేసిన జీవోలను కూడా హైకోర్టు కొట్టేసింది.

## భూగర్భ జలాలు అత్యంత కాలుష్యం

భాగ్యనగరంలో 6 చెరువులకు పునరుజ్జీవం కల్పించడం కోసం కృషిచేస్తున్న హైడ్రా, ఆ నీటి వనరుల సమీపంలోని భూగర్భజలాలపై దృష్టిసారించింది. అందులో భాగంగా తొలి ప్రాధాన్యంగా మాదాపూర్ సున్నంచెరువును ఎంపిక చేసుకున్న హైడ్రా, అక్కడి పరిసరాల్లోని భూగర్భజలాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని తేల్చింది.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఉపరితల నీటితో పాటు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి నమూనాలు పరీక్షించారు. ఆ పరిశోధనలో ట్యాంకర్లలోని నీటి నమూనాల్లో సీసం, కాడ్మియం, నికెల్ వంటి భారలోహాలు మోతాదుకు మించి ఉన్నట్లు తేలింది. అవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) హెచ్చరించింది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఉండాల్సిన మోతాదు కంటే రెండు, మూడింతలు, 12 రెట్లు అధికంగా ఉండి ప్రజల ప్రాణాలను హరిస్తున్నట్లు పీసీబీ వివరించింది.సున్నంచెరువు చెంత ఏళ్ల తరబడి కొందరు బోరుబావులు తవ్వి, ఆ నీటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. మాదాపూర్ పరిసరాల్లోని హాస్టళ్లు, విద్యాసంస్థలు, హెూటళ్లు, కాలనీలకు ప్రతి వేసవిలో పెద్దఎత్తున నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నీరంతా అత్యంత ప్రమాదకరమని, పీసీబీ గుర్తించినట్లు వెల్లడించిన హైడ్రా, స్థానిక ప్రజలు, హాస్టళ్లలో ఉండే విద్యార్థులు, ఉద్యోగులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటిని వినియోగించవద్దని సూచించింది.

# పంచాయితీ కార్యదర్శులు ట్రాక్టర్ల కు తాళం

మనప్రజప్రతినిధి//నార్సింగి:మెదక్ జిల్లా నార్సింగి మండలం లో పచ్చదనానికి, పరిశుభ్రతకు, నిలయంగా గ్రామాలను తీర్చిదిద్దడానికి గత ప్రభుత్వం, అప్పట్లో చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇవ్వగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో చెత్త సేకరణ, వ్యవస్థ ఏకంగా కుప్పకూలింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా, గ్రామాల్లో చాలా వరకు సమస్యలు పేరుకు పోయాయి. ఇటీవల పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారుల, మాట తీరుతో నొచ్చుకున్న పంచాయతీ కార్యదర్శులు ఆర్థికపరమైన విధులను




## -గ్రామ పంచాయితీ లలో పడకేసిన పారిశుధ్యం, సమస్య తీరుస్తానన్న ఎంపిడిఓ

బహిష్కరిస్తున్నట్లు పేర్కొంటూ ట్రాక్టర్ల తాళం చెవులు మండలాభివృద్ధి అధికారులకు అప్పగించారు. మండల పరిధిలో 09 గ్రామ పంచాయతీలు ఉండగా, ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే,సత్సంకల్పంతో గత ప్రభుత్వ హయాంలో, పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్, ట్యాంకర్ ను సైతం ఏర్పాటు చేసారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా,ఇంటింటి చెత్త సేకరణ జరిపి, ట్రాక్టర్ ద్వారా చెత్తను సెగ్రిగేషన్ షెడ్డుకు,తీసుకువెళ్లి తడి, పొడి, చెత్తను వేరు చేయడంతోపాటు కంపోస్టు ఎరువు తయారీకి రూపకల్పన చేసి అమలు చేసి మంచి ఫలితాలను రాబట్టింది. ప్రభుత్వ విధానంతో గ్రామాలలో చెత్త సమస్య పరిష్కారమవడం తో పాటు, ఇండ్ల వద్దనే చెత్తను సేకరిస్తుండడం తో ప్రజలు రోడ్ల పై చెత్త వేసేవారు కాదు. ఇటీవల పంచాయతీ కార్యదర్శులు ఆర్థిక పరమైన విధుల నిర్వహణ తమ వల్ల కావడం లేదని, వాటిని బహిష్కరిస్తున్నట్లు పేర్కొంటూ ట్రాక్టర్ల తాళం చేతులు ఎంపిడిఓ కు అందజేశారు. అప్పటి వరకు ప్రతి రోజూ, రోజు తప్పించి రోజు, తమ ఇళ్ల దగ్గరకు వచ్చి చెత్త సేకరణ చేసే ట్రాక్టర్ రావడం లేదని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. వానాకాలం కావడం, చెత్త నిలువ ఇండ్ల లో ఉండడం తో రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వివిధ గ్రామాలలో చెత్త సేకరణ నిలిచిపోగా, వ్యవస్థ పునరుద్ధరణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇదే పరిస్థితి.మరో వారం పది రోజులు ఇలానే కొనసాగితే, గ్రామాలు కంపు కొడతాయని, గ్రామాల ప్రజలు రోగాల బారిన పడడం ఖాయమని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. గత ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టగా, ప్రస్తుత ప్రభుత్వ హయాం లో చెత్త సేకరణ వ్యవస్థ కుప్పకూలమేంటటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సర్కారు, సంభందిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, బిల్లులు విడుదల చేసి తిరిగి గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థ పునరుద్దరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎంపీడీవోను వివరణ కోరగా గ్రామ పంచాయితీ లలో తగు నిధులు లేకపోవడం తో ట్రాక్టర్ల నిర్వహణ భారం అవుతుందని పంచాయితీ కార్యదర్శులు పంచాయితీ ట్రాక్టర్ల తాళం చెవులు నాకు అప్పగించారు. మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల లో చెత్త సేకరణ చేస్తున్నాం. కొన్ని గ్రామాలలో చెత్త సేకరణ నిలిచిపోయిన విషయం వాస్తవమే. చెత్త సేకరణ విషయమై గురువారం పంచాయితీ కార్యదర్శుల తో సభ నిర్వహించి తగు సూచనలు చేసాను. అన్ని గ్రామాలలో చెత్త సేకరణ వెంటనే పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసాను. అన్ని గ్రామాలలో చెత్త సేకరణ మొదలు పెడతాము అని అన్నారు

# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: –సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా శుక్రవారం మునిసిపల్ పరిధిలో పలు కాలనీల యందు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్, డెంగ్యూ నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు ర్యాలీ చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ



కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విక్రమ్, వార్డు ఆఫీసర్ సురేష్ ,మునిసిపల్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్ మరియు మునిసిపల్ సిబ్బంది మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం నర్మేట మండలం అగాపేట ఉన్నాత పాఠశాల పేదవిద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిని చేసిన యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్,విద్యార్థులకు నోటుబుక్స్ అవసరమని ఉపాధ్యాయుల సమాచారం మేరకు తన వొంతు సహాయంగా సుమారు నూట డెబ్బయ్






## -యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్

నోటుబుక్స్ ను యూత్ కాంగ్రెస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నరేష్ అధ్యక్షతన విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు.హెచ్ఎం, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు జాస్మిన్. మహేష్ కుమార్,ఆగపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కొరిగే వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# 25 వేలరూ. ఆర్థిక సహాయం

మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో అభ్యుదయ యోజన సమైక్య సభ్యుడు కారు పోతుల ఉమేష్ కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది వారి కుటుంబానికి అభ్యుదయ యువజన సమైక్య యూత్ సభ్యులు వారి కుటుంబానికి 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది అమ్మ పూలమ్మ కారు పోతుల ఉమేష్ భార్య లాస్య ఒక కుమార్తె ఉన్నారు పేరు మనస్విని పేరుమీద బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది వారి కుటుంబానికి ముందు భవిష్యత్తులో






ఎలాంటి సహాయ సహకారం అందిస్తామని అభ్యుదయ యువజన సమైక్య సంఘం సభ్యులు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రేగుల మహేందర్ మాజీ అధ్యక్షులు కే రమేష్ బి కిషన్ పి దిలీప్ పి సురేష్ కే మల్లేష్ బి ప్రవీణ్ డి కృష్ణ కే మహేష్ పి ఉమేష్ , మహేష్,నాగరాజు, మహేష్, వేణు, లింగయ్య,అంజి,రాజు, శీను సమీర్ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలోని సిప్పి తండ గ్రామంలో మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ సందర్శించారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలి,ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దులి ఈ సందర్భంగా ఎస్ఐ



## -మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్

మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ అనురాధ ఐపిఎస్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని ఇరవై నాలుగు గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు

# సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొనాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో అంగన్వాడి టీచర్లతో కలిసి అధికారులకు నోటీసులు ఇవ్వడం జరిగినది దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్%ఓ%హెల్పర్ల్స్ కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్ప కాయ శోభ పిలుపు నిచ్చారు. గురువారం రోజున సమ్మె నోటీసులు సీఐటీయూ నాయకులు,అంగన్వాడీ టీచర్ల తో కలిసి అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్ప కాయల శోభ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను బలహీనపరచడం కోసమే పీఎం శ్రీ పథకాన్ని తీసుకువచ్చారని ఐ సి డి ఎస్ కు వస్తున్న నిధులను దారి మళ్లించి పీ ఎం శ్రీ కి ఖర్చు చేస్తున్నారన్నారు. గో నెంబర్ పద్నాలుగు ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.అంగన్వాడీ కేంద్రాల కృషి ఫలితమే దేశంలో పౌష్టికాహార లోపం తగ్గుదల ఈరోజు పట్టిందన్నారు.అంగన్వాడి కేంద్రాలు బలహీనపరచడం వలన బడుగు బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో ఒకే యాప్ ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.జిల్లాలో ఖాళీగా ఉన్న టీచర్స్%ఓ% హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లో పారిశ్రామిక సంబంధాల కోడ్ వేతనాల కోడ్ వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ సామాజిక భద్రత కోడ్ లుగా రూపొందించారు. ఇందులో



కనీస వేతన నిర్ణయాన్ని ప్రభుత్వాల యాజమాన్యాల దయ దాక్షిణ్యాలకు వదిలేశారు.నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులు కార్మిక సంఘులు హక్కులను కోల్పోతారు.కనీస వేతనాలు ప్రమాద భద్రతలు ఉద్యోగ భద్రత అడిగే హక్కులను పూర్తిగా హరించకపోతాయి. కార్మికులు పనిచేయాలంటే యాజమాన్యాల యొక్క దయా దక్షిణాల పైన ఆధారపడి పని చేయాల్సిందే. కేంద్ర ప్రభుత్వం కార్మికులను నిరుద్యోగులకు ప్రయోజనం కలిగించే విధంగా కాకుండా కేవలం,గుత్తాపెట్టు బడిదారులకు, యాజమాన్యాలకు ప్రయోజనం కలిగించే విధంగా ఈ చట్టాలను తీసుకొని వస్తుంది.దీనిని వ్యతిరేకిస్తూ భారతదేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ జులై 9 నాడు జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ సిఐటియు నాయకులు ఎండి నుర్బీ, పాక శ్రీనివాస్, తుప్పది

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

శనివారం జూన్ 28 2025



# నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలి




**-తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్**

మనప్రజాప్రతినిధి //మెదక్ జిల్లా చేగుంట: మెదక్ పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తపస్ మెదక్ జిల్లా కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ హాజరై మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని వెంటనే అమలు చేయాలని, హెల్త్ కార్డులు కార్పొరేట్ హాస్పిటల్ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానం అమలు చేయాలని, పెండింగ్ డిఏలను బిల్లులను వెంటనే విడుదల చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తపస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర బాధ్యులు ఆర్వి రామారావు, తపస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, స్వప్న శ్రీ,, వెంకటస్వామి, రాజేశ్వర్,మాధవ్ రెడ్డి, కృష్ణమూర్తి, నందు, ప్రవీణ్,నాగిరెడ్డి, ప్రభాకర్, ప్రసాద్ రెడ్డి, మల్లేష్,శేఖర్, సిద్దు, సంతోష్, వెంకటేష్, శ్రీనివాస్, భాను చందర్, దుర్గ ప్రసాద్ జిల్లా బాధ్యతలు అన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# ఘనంగా సన్మానం



**- నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం చేసిన ఆదిరాల కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

మనప్రజాప్రతినిధి//కొల్లాపూర్ న్యూస్: ప్రజానాయకుడు , అలుపెరుగని ఉద్యమనేత మంచి గుర్తింపు కలిగిన వ్యక్తి ప్రజల్లో అనునిత్యం ఉంటు ప్రజలతో మమేకమై కలిసిపోయే నాయకుడు యువకులను ప్రోత్సహిస్తు వెన్నంటే ఉండే యువ నాయకులు అయిన దండు నరసింహ గారిని పెద్ద కొత్తపల్లి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఆదివారాలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,యువకులు అందరు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల

**-పాణ్యం సిమెంట్ నగర్ ఫ్యాక్టరీ వల్ల స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు.**
**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి**



నంద్యాల జిల్లా 27 (మనప్రజాప్రతినిధి):-నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచర్ల మండలంలోని సిమెంట్ నగర్ గ్రామం వద్ద ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్థాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూరప్రకాష్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ వద్ద ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునఃప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలు హాజరై, ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు, ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో పాణ్యం సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం అయిందని, ఈ పరిశ్రమ వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు.

# విస్తృత స్థాయి సమావేశం





మిడుతూరు (జూన్-27) మనప్రజాప్రతినిధి: -మిడ్తూరు మండల బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని పార్టీ కార్యక్రమాలు, విధి విధానాల గురించి నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మండల ఎలక్షన్ అబ్జర్వర్ జి.నాగముని లు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఖాతా.రమేష్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్యదర్శి కడియం.వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల నాయకులు జయరాం రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, హరి సర్వతోమారెడ్డి, ఇంతియాజ్, చాంద్ బాషా, ఇద్రుష్ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ.రవీంద్ర, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కేటాయించాలి






మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు చెల్లించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్ పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో లేఖ అందించాలని అన్నారు.ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. 200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.విపత్తు నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు చర్యలు:విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టెందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్పీకర్ మైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజ ఈతగాళ్ళకు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఆపద మిత్ర, గజ ఈతగాళ్ళతో రెగ్యులర్ గా టచ్ లో ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ గా పి.రాజేష్



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఘట్కేసర్:మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి.రాజేష్ మర్యాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, అధ్యక్షుడు ఎం.ముత్యాలు యాదవ్.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ , ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ , కీసర ఆలయ ధర్మకర్త అమర్ , సహకార బ్యాంక్ డైరెక్టర్ ఉదయ్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు, సీనియర్ నాయకులు మాధవ రెడ్డి ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ , మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్, సీనియర్ నాయకులు కాయుమ్, నర్సింగ్ రావు, సునీల్, శివ, మల్లేష్ యాదవ్ , కడుపొల్ల రాజు,బాబు, అశ్రాఫ్, గోదా సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ గా బాధ్యతలు



నదాశివపేట జూన్ 27//మనప్రజాప్రతినిధి :సదాశివపేటకు బదిలీ పై నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన .వెంకటేశం సార్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన సూరారం అంబేద్కర్ సంఘం యూత్ ధనరాజ్, ప్రవీణ్,వార్డ్ మెంబెర్ శ్రీనివాస్ నవీన్,నరేష్.

# సమస్యలు పరిష్కరిస్తా



మనప్రజాప్రతినిధి//ఉప్పల్:రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు.కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్ , వర్షం నీటి పారుదల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, వెంకట్ రావు, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, జగదీశ్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ కమిషనర్ గా పి.లలిత



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పి.లలిత బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ లలితని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బదిలీ అయిన కమిషనర్ వసంత. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెల్డింగ్ మెషిన్స్,టూల్ కిట్స్





మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం రుద్రంపూర్ ఐటిఐ కళాశాలలో స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ స్కీం ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఐటిఐ శిక్షణ పొందుతున్న కళాశాలలో పలు వృత్తులలో నైపుణ్యం సాధించిన యువకులకు వెల్డింగ్ మెషిన్స్,టూల్ కిట్స్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తమ చేతులు మీదుగా అందజేయడం జరిగింది.మొత్తం 10 యూనిట్లను అందజేయడం జరిగింది.ఒక్కో యూనిట్ ధర 55,000/- రూపాయలని తెలిపారు.ఐ.టి.ఐ.కాలేజీ,రుద్రంపూర్ నందు వెల్డింగ్ వర్క్ షాప్ లో స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీమ్ (ఎసిఎ) ద్వారా గత నెలలో కాట్స్,చైర్స్ మరియు టేబుల్స్ (ఫర్నిచర్) ను వెల్డింగ్ వృత్తిలో నైపుణ్యం పొందిన గిరిజన యువతతో తయారు చేయించడం జరిగిందని కళాశాల యాజమాన్యం మరియు అధికారులు ఎస్పీకి వివరించారు.ఆ ఫర్నిచర్ ను బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు,వెల్డింగ్ మిషన్స్ మరియు టూల్ కిట్స్ ను వెల్డింగ్ ట్రైనీస్ కు శుక్రవారం రోజు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది.అనంతరం ఐటిఐ కళాశాల నందు గల మెకానికల్,ఎలక్ట్రికల్,ఫిట్టర్ మరియు తదితర విభాగాలను ఎస్పీ సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో విజయం సాధిస్తారని సూచించారు.ఎలాంటి చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా,మంచి స్నేహితులను ఏర్పరుచుకుని తాము నిర్దేశించుకున్న గమ్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు.వృత్తి నైపుణ్యంతో జీవితంలో విజయం సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.జిల్లాలోని ఆదివాసీ,గిరిజన యువత అభివృద్ధి వరకూ పోలీస్ శాఖ కూడా అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా , కొత్తగూడెం డీస్పీ రెహమాన్ , ఐ.టి.ఐ కాలేజీ ప్రిన్సిపాల్, డిఆర్ డిఎ ఎపిఎమ్ వెంకయ్య,ఐ.టీ.ఐ కాలేజీ స్టాఫ్ మరియు వెల్డింగ్ ట్రైనీస్ పాల్గొనటం జరిగింది.

# రథోత్సవంలో ఎమ్మెల్యే






మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజ్గిరి:మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాల్ లోని అతి పురాతనమైన జగదీష్ మందిర్, టెంపుల్ అల్వాల్ పూరీ జగన్నాథుని రథయాత్ర మహా హారతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై రథయాత్రను ప్రారంభించారు.ఈ పండుగను ఒడిశాలోని పూరీలో వైభవంగా జరుపుకుంటారు, వేలాది మంది భక్తులు హాజరవుతారు.జగన్నాథ రథయాత్ర అనేది పూరీ జగన్నాథాలయం నుండి గుండిచా ఆలయానికి జగన్నాథుడు, బలభద్రుడు, మరియు సుభద్రల రథాలను ఊరేగించే పండుగ. ఇది తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవం, భక్తులు రథాలను లాగుతూ తమ భక్తిని చాటుకుంటారు. ఈ ఉత్సవం సందర్భంగా పూరిలో భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడతారు, మరియు ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. అదే సంప్రదాయాన్ని టెంపుల్ అల్వాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూరజ్ సింగ్, గోపాల్ సింగ్, కిషోర్ సింగ్,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, ఏకే మురుగేష్, జీకే హనుమంతరావు, లడ్డు నరేందర్ రెడ్డి, జేఏసీ సురేందర్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, హేమంత్ పటేల్, వంశీ ,రాజశేఖర్ రెడ్డి, శివ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు , యువకులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-11



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం పోలీస్ కమిషనర్ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిని ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098 కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, గోదాములు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్-10 లో భాగంగా గతేడాది 79 మందికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.అదేవిధంగా ఈ ఏడాది అపరేషన్ స్మైల్ - 11 కార్యక్రమం ద్వారా 53 వెట్టి చాకిరీ నుండి రక్షించి 44 మంది బాలలను తల్లిదండ్రులు అప్పగించినట్లు తెలిపారు. మరో 9 మందిని రెస్క్యూ హోమ్ తరలించినట్లు తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాద్ రావు, సత్యనారాయణ (%ఐజూ%), విజయ భస్కర్ రెడ్డి, (డిప్యూటీ కమిషనర్ ,కార్మిక శాఖ) టి. విష్ణు వందన (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) డాక్టర్ చందన (నోడల్ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్‌మెంట్)అనిత (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు) ఇన్స్‌పెక్టర్ స్వామి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

పాములపాడు జూన్ 27 ( ప్రజాప్రతినిధి):-మండల కేంద్రమైన పాములపాడులో బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని, పార్టీ కార్యక్రమాలు, విధి,విధానాల నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య మాట్లాడుతూ జులై-2వ తేదీ నుండి ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని, మనం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ఎన్నికల ముందు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మాదిరిగా సూపర్ సిక్స్ పథకాలను అన్ని అమలు చేస్తూ పోతున్నామని అన్నారు. మన రాష్ట్రం తెలుగుదేశం పార్టీ ద్వారానే అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాములపాడు మండల ఎలక్షన్ అబ్జర్వర్ షాబుద్దీన్, మండల కన్వీనర్-జి. రవీంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వేంపెంట డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు





యూత్ బి. వినయ్, గాండ్ల.సుబ్బారావు, మొగిలి శ్రీను, సుభాష్, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, ఆదిరెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, ఎర్రగూడురు.హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, నాగార్జున రెడ్డి, లింగేశ్వర్ గౌడ్, పాములపాడు సి.గోవిందు, ఎం.రాజశేఖర్, మద్దూరు తిమ్మారెడ్డి, భానుముక్కల బండ్లమూరి. వెంకటేశ్వరరావు, బానకచర్ల బండ్లమూరి.చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, ఇస్కాల లింగస్వామి, నాగలక్ష్మి రెడ్డి, రుద్రవరం కరీం బాషా, చిన్న ఆంజనేయులు, తుమ్మలూరు సర్పంచ్ వి.ప్రసాద్ రావు, రుద్రవరం సర్పంచ్ వి.రామస్వామి, జూటూరు పూసల.కృష్ణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నల్ల పోచమ్మ ఆలయం అభివృద్ధి చేస్తా

మనప్రజాప్రతినిధి// చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం శుక్రవారం రోజున జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో, చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలో ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కీలకమైన అడుగులు వేయబడినాయి. గత కొంత కాలంగా అభివృద్ధికి నోచుకోని ఆలయాన్ని ప్రతాపరెడ్డి స్వయంగా సందర్శించి, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో ఆలయ అభివృద్ధికి అవసరమైన ఎస్టిమేషన్ తయారు చేయించగా, దాదాపు రూ.ముప్పై లక్షల వ్యయం అవుతుందని తేలింది. వెంటనే ప్రతాపరెడ్డి, మంత్రి శ్రీమతి కొండ సురేఖ ని కలుసుకుని,అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి, ఆలయ అభివృద్ధికి మార్గం సుగమం చేశారు. ఇందుకు సంబంధించి ఆర్టి సాంక్షన్ కాపీని చేర్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కొమ్ము రవి, ఆలయ చైర్మన్ గూడెపు మహేష్ మరియు కాంగ్రెస్ నాయకులు భీమ లక్ష్మణ్ కు అందజేశారు ఇటువంటి చురుకైన చర్యలతో గత దశాబ్దకాలంగా ఎదురవుతున్న ఆలయ అభివృద్ధిపై గ్రామ ప్రజల ఆశలు నెరవేరనున్నాయి. తక్షణమే పనులు ప్రారంభించి,



దేవస్థానాన్ని విశిష్టంగా అభివృద్ధి చేసి, గ్రామ ప్రజలకు భక్తి పరవశాన్ని కలిగించాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి,ఆలయ చైర్మన్ గూడెపు మహేష్ కుమార్, పార్టీ నాయకులు భీమ లక్ష్మణ్,ప్రతాపరెడ్డి కి మరియు మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజా ప్రభుత్వం పై అసత్య ప్రచారం

-ప్రజా ప్రభుత్వం పై అసత్య ప్రచారం మానుకోవాలి
-మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి



మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 27 జూన్ :ఇల్లంతకుంట మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాంగ్రెస్ పార్టీ పాలనలోని ప్రజా ప్రభుత్వం పై అసత్య ప్రచారం మానుకోవాలి అని హెచ్చరించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు ఇస్తే ఎందుకు నీకు అంత కడుపు మంట అని అన్నారు.పది సంవత్సరాలు మీరు అధికారం లో ఉండి మానకొండూరు నియోజకవర్గంలో ఏ ఒక్క ఊరిలోనైనా డబ్బులు తీసుకోకుండా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చినా చరిత్ర ఉందా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు నియోజకవర్గం లో కులం మతం చూడటం లేదు ఏ పార్టీ అయినా సరే అర్హులైన లబ్ధిదారులందరికీ కట్టుబడి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు.మానకొండూరు మండలం వెల్దీ బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ రుద్రారం పద్మ ప్రభాకర్ కు కూడా మేము పార్టీని చూడకుండా ఇవాళ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా కార్యవర్గ సభ్యులు చిక్కుడు పద్మ,జ్యోతి కావ్య,ముత్తవ్వ, మాజీ ఎంపీటీసీ పుష్పలత,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇల్లు

## మొహమ్మద్ అజ్మత్



మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి ఇంచార్జ్ మంత్రి వెంకటస్వామి కి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కి ధన్యవాదాలు తెలిపిన 16 వార్డు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లుకి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఆనందం వ్యక్తం చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగత ప్రభుత్వం పేదవాడికి ఒక్కటి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవాడి కల నెరవేరింది ఈ సందర్భంగా 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ అజ్మత్ గారు మాట్లాడుతూ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని సంకల్పంతో ఈరోజు సిద్దిపేట నియోజకవర్గంలో దాదాపు 3500 ఇండ్ల ప్రొసీడింగ్ కాపీ ఇవ్వడం జరిగింది అని అన్నారు.



మరియు గత ప్రభుత్వంలో పేదవాడికి ఒక్క డబుల్ బెడ్రూం ఇవ్వలేదని అజ్మత్ గారు ఆరోపించారు. ఈరోజు ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషాలు కనబడ్డాయని అన్నారు. అదేవిధంగా ఈరోజు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో పేదవాడి కళ నెరవేరిందని అన్నారు. ఈరోజు ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ , ఉచిత కరెంట్ , ఆరోగ్యశ్రీ 10 లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారుల యొక్క డబ్బులు నేరుగా నాలుగు విడుతల వారి యొక్క అకౌంట్లో వేయడం జరుగుతుందని అన్నారు. మరియు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కేవలం లబ్ధిదారులు లోడింగ్ ఖర్చులు మాత్రమే కట్టుకోవాలని సూచించారు. చాలా రోజుల తర్వాత లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ఆనందం కనిపించడం జరిగిందని అన్నారు. త్వరలో మిగతా ఇల్లులు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు అస్మత్ అలీ, ఎన్ ఎస్ యు ఐ రామునిపట్ల గ్రామ అధ్యక్షుడు మధు, 16వ వార్డు నాయకులు మురళి, రాములు, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా: అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజార్ మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల, ప్రజల ప్రభుత్వం అని షేక్ మజహర్, మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు బీడు భూములు వేశారు కానీ నేడు అదే రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది దానిలో నే భాగంగా ఇప్పటివరకు రైతుల కోసం,1,04 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు బియ్యం సన్న వరి ధాన్యానికి బోనస్ గా 43 వేల కోట్ల ఖర్చు చేసిందని తెలిపారు అలాగే ఉచిత విద్యుత్ కోసం 16 వేల కోట్లు వెచ్చించిందని తెలిపారు రైతుల పంట రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు కేటాయించి 25 లక్షల రైతులు కుటుంబాలకు వెన్నుగా నిలిచిందన్నారు రైతు భరోసా కు 9 వేల కోట్ల కేటాయించడంతోపాటు పంట పండించే ప్రతి ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున అకౌంట్లో వేయడం జరిగిందని రైతు భీమా కు వేల కోట్ల వేయించారు అలాగే పంట నష్టం పరిహారానికి 260 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నీ సందర్శించిన రాష్ట్ర మంత్రులు

-రాష్ట్రంలోనే అత్యధిక కెపాసిటీ కలిగినది నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ
-నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నీ సందర్శించిన రాష్ట్ర మంత్రులు
-త్వరితగతిన పనులు కంప్లీట్ చేయాలి
-ఆగస్టు నెల మొదటి వారంలో ఫ్యాక్టరీ ప్రారంభం కావాలి



నంగునూరు జూన్ 27 (మనప్రజాప్రతినిధి):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని నర్మెట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శుక్రవారం రోజు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , దామోదర రాజనర్సింహ మంత్రులు అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయిల్ ఫెడ్, ఏజెన్సీ అధికారులతో పనుల పురోగతిపై అరా తీసి ఆగస్టు మొదటి వారం లోపల పూర్తిస్థాయిలో పనులు కంప్లీట్ కావాలని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే నిర్మాణం చేయడం జరిగిందని, బిఆర్ఎస్ ఆయంలో ఫ్యాక్టరీ కి కావలసిన ల్యాండ్ మాత్రమే సెలెక్ట్ చేశారని అన్నారు. తెలంగాణలోనే నర్మట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అన్ని వసతులతో రిఫైనరీ, ప్యాకింగ్ యూనిట్, కూడా ఫ్యాక్టరీలో ఉంటాయన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం పామ్ ఆయిల్ రైతుల నడ్డివిరుస్తుందని , మనదేశంలో ప్రతి ఏడాదికి లక్ష కోట్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటుందని దిగుమతి సుంకం 27 శాతం నుంచి 17 శాతం కు తగ్గడం వల్ల ఆయిల్ ఫామ్ రేటు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు రాబోయే రోజుల్లో ప్రతి 31 జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని ఫ్యాక్టరీలు నిర్మాణం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ , జిల్లా అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులు ,ఎమ్మార్వో సరిత,కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి, రంగ అశోక్ గౌడ్ , మండలం కాంగ్రెస్ నాయకులు , ఆయిల్ ఫెడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నంగునూర్ లో ఉచిత డ్రైవింగ్ స్కూల్





-కె.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ స్కూల్ ప్రారంభం

నంగునూర్ జూన్ 27 ప్రజా ప్రతినిధి :ప్రతి ఒక్కరూ ఉచిత డ్రైవింగ్ స్కూల్ లో ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు ఈ మేరకు సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో కల్వకుంట్ల వంశీధర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ స్కూల్ ను కె.వి.ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఇట్టి ఉచిత డ్రైవింగ్ స్కూల్ శిక్షణ స్కూళ్లను చిన్నకోడూరు నంగునూరు మండల కేంద్రాలలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు శిక్షణ కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లూ బాక్స్ వెంకట్ పప్పు రాజిరెడ్డి దుబ్బుడు రాజిరెడ్డి ప్రభాకర్ గౌడ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు